MRR 69 TV


అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక


ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 94 | శుక్రవారం 10 జూలై 2026 | పేజీలు : 4 | వెల : 3/-







# సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తే దండనే




## ఈ అంశంపై పోలీసు ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చ

## గురుకులం పేరిట మూడు సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు

## 'అనంత', రాయదుర్గంలో టీడీపీ కార్యాలయాల కోసం లీజుకు భూమి

## క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వివరించిన మంత్రి పార్థసారథి

**(అంకుశం, అమరావతి, జూలై 10):**
క్యాబినెట్ సమావేశంలో సోషల్ మీడియా దుర్వినియోగంపై విస్తృత స్థాయిలో చర్చించినట్లు రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి వెల్లడించారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. సోషల్ మీడియా దుర్వినియోగాన్ని ప్రభుత్వం ఏమాత్రం ఉపేక్షించదు. రాష్ట్ర స్థాయి ప్రత్యేక వ్యవస్థల ఏర్పాటు, సమగ్ర చట్టపరమైన చర్యలకు ప్రభుత్వం సిద్ధం. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం, వ్యక్తిత్వ హననం, అసభ్యకర పోస్టులు, ద్వేషపూరిత వ్యాఖ్యలు వంటి పరిణామాలు ప్రజాస్వామ్య విలువలకు, ప్రభుత్వ వ్యవస్థలకు, సామాజిక సామరస్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సాంప్రదాయ మీడియాకు చట్టపరమైన జవాబుదారీతనం, నైతిక ప్రమాణాలు, బాధ్యతలు ఉన్నప్పటికీ, సోషల్ మీడియా వేదికల్లో వాటి లోపం కారణంగా నిరాధార ఆరోపణలు, దుష్ప్రచారం, వ్యక్తిగత దూషణలు, ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు విస్తతంగా - మిగతా 2లో






# ఆర్టీఐ నిబంధనల అమలులో నిర్లక్ష్యం సహించం



## ఉల్లంఘనలకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తప్పవు

## రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ సజ్జా శ్రీనివాసరావు

# ఉమ్రా యాత్రకు పయనం

### జెండా ఊపి ప్రారంభించిన హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హసన్ భాష

**(అంకుశం, విజయవాడ, జూలై 10):**
విజయవాడ వించిపేట నుంచి మహమ్మదీయ హజ్ ఉమ్రా సర్వీసెస్ టూర్స్ అండ్ ట్రావెల్స్ వారి ఆధ్వర్యంలో ఉమ్రా మక్కా యాత్ర కోసం బయలుదేరిన 90 మంది ఉమ్రా యాత్రకుల బస్సును రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, ఎం ఎన్ డి ఫరూక్ లు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రావెల్స్ నిర్వాహకులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొని ఉమ్రా యాత్రికులకు శుభాకాంక్షలు తెలియజేశారు.




# వెండి పతక విజేత దాక్షిణ్య

### -- అభినందించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**(అంకుశం, అమరావతి, జూలై 10):**
ఇటీవల గోవాలో జరిగిన 8వ బ్రాండీ ఫెడరేషన్ కప్ స్కేటింగ్ పోటీల్లో రాష్ట్రానికి వెండి పతకం సాధించిన విజయవాడకు చెందిన సి.హెచ్.వి. దాక్షిణ్య అమరావతి సచివాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి దాక్షిణ్యను అభినందించి, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బిగ్ చాంపియన్స్ స్కేటింగ్ అకాడమీ కోచ్ షేక్ ఖాదర్ భాష మాట్లాడుతూ, దాక్షిణ్య అతి చిన్న వయసులోనే స్కేటింగ్‌లో 35 కిలోమీటర్ల మేర ప్రదర్శన చేసి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడంతో పాటు రెండు జాతీయ అవార్డులు అందుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాక్షిణ్య తల్లిదండ్రులు సి.హెచ్. సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# 'గ్రహాంతర ప్రేమికుడు' ట్రైలర్ విడుదల చేసిన మంత్రి దుర్గేష్

**(అంకుశం, అమరావతి, జూలై 10):**
ప్రముఖ యూట్యూబర్, క్రియేటివ్ డైరెక్టర్ స్టైల్ రవి తెరకెక్కిస్తున్న వినూత్న ఓటీటీ చిత్రం 'గ్రహాంతర ప్రేమికుడు'. సినీ చరిత్రలోనే ఒక మైండ్‌బ్లోయింగ్ ప్రయోగంగా రాబోతున్న ఈ సినిమా ఫస్ట్ లుక్, ట్రైలర్‌ను రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం వెలగపూడి సచివాలయంలో ఘనంగా విడుదల చేశారు.'విశ్వంలో ఏలియన్స్ ఉనికిపై ప్రపంచవ్యాప్తంగా సైంటిస్టులు రీసెర్చ్ చేస్తున్నారు. ఇలాంటి టైంలో ప్రజలను ఆలోచింపజేసే కథాంశంతో వస్తున్న 'గ్రహాంతర ప్రేమికుడు' ఒక అద్భుత ప్రయోగం. ఏలియన్స్‌తో మానవాళికి ముప్పా? మేలా? అనే పాయింట్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఇలాంటి కొత్త కంటెంట్‌తో వచ్చే దర్శకులకు, ఏపీలో సినిమా తీసే ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది' అని చిత్ర యూనిట్‌ని మంత్రి దుర్గేష్ అభినందించారు. దర్శకులు దిలీప్ రాజా ఆధ్వర్యంలో చిత్ర యూనిట్ ఈ కార్యక్రమంలో పాల్గొంది. ఈ సందర్భంగా దర్శకులు దిలీప్ రాజా ఆధ్వర్యంలో ఈ చిత్ర యూనిట్ మంత్రి దుర్గేష్ ను కలిశారు. త్వరలోనే ఈ చిత్రం నేరుగా ఓటీటీ స్క్రీన్స్‌పైకి వచ్చి థ్రిల్ చేయనుందన్నారు.



## గోదావరి జలాలు సముద్రం పాలు కాకుండా
# పంట పొలాలకు మళ్లించాలి



గోదావరి జలాలు వృధాగా సముద్రం పాలు కాకుండా సద్వినియోగంలోకి తేవాల్సిన గురుతర బాధ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్మరించడం బాధాకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలలో విస్తారంగా కురిసిన వర్షాల వల్ల గోదావరి నదిలోకి వరద పోటెత్తి మేడిగడ్డ వద్ద ప్రస్తుతం 90 క్యూసెక్కులు ప్రవాహం కొనసాగుతున్నదని తెలిపారు. ఈ నీళు కిందకు వృధాగా వెళ్లి బంగాళాఖాతం పాలవ్వకుండా కన్నేపల్లి పంపుల ద్వారా అన్నారం,సుందిళ్ల,రంగనాయక సాగర్,కొండపోచమ్మ రిజర్వాయర్లను నింపేయకపోవడం విచారకరమన్నారు.ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బుధవారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, బీఆర్ఎస్ పట్ల రేవంత్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.నీళ్లను కిందకు వదిలేసి గురుదక్షణ చెల్లించడానికే రేవంత్ రెడ్డి పూనుకున్నారే తప్ప రైతులు,రాష్ట్ర ప్రయోజనాలపై ఏ మాత్రం పట్టింపులేదని ఎంపీ రవిచంద్ర విమర్శించారు.ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది కరువు దాపురిస్తుందని తెలిసి కూడా గోదావరి జలాలను ఎత్తిపోసి సద్వినియోగం చేసుకోకుండా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉందన్నారు.కేసీఆర్ హయాంలో కాళేశ్వరం బహుళ దశ సాగునీటి పథకంతో రాష్ట్రంలోని సగభాగం సస్యశ్యామలంగా మారిందని, కాంగ్రెస్ పాలనలో భూములు బీడు వారుతున్నాయని ఎంపీ చెప్పారు.వానలు లేవు,నీళ్లు లేవు అని రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు అబద్ధాలు చెబుతున్నారని, కన్నేపల్లి నుంచి నీళ్లు ఎత్తిపోస్తే రైతులు పంటలు వేస్తరని,యూరియా అందజేయాల్సి వస్తదని,పంటలు పండితే కొనుగోలు చేయాల్సి ఉంటుందని,బోనస్ చెల్లించాల్సి వస్తుందనే దురాలోచనలో ముఖ్యమంత్రి ఉన్నారని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.రాజకీయాలను పక్కనపెట్టి గోదావరి జలాలను సద్వినియోగంలోకి తేవడం ద్వారా రాష్ట్రం కరువు బారినపడకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంపీ వద్దిరాజు ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు.

# రైతుల ఉసురు తీస్తున్న రేవంత్ రెడ్డి





ఫర్టిలైజర్ ధరలను పెంచడంతో రైతులకు తీవ్ర నష్టం?
మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట :** రేవంత్ రెడ్డి రైతుల ఉసురు తీసుకుంటున్నాడని మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. చిన్నకోడూరు మండలం చంద్రాపూర్లో ఫర్టిలైజర్ దుకాణాన్ని గురువారం మాజీ మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మొక్కజొన్న రైతు కనీసం నాలుగు బస్తాలు ఇవ్వాలి కానీ ప్రభుత్వం సరిపడ ఎరువులు సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ప్రతి రైతుకు రెండు బస్తాలే ఇస్తామని అది కూడా మూడు విడుదల ఇస్తామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ఎరువుల ధరలు విపరీతంగా పెంచడంతో రైతులకు పెను భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రైతులకు సరిపడా యూరియా అందుబాటులో నిలువలు ఉంచుకోక పోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. రైతుల బాధలు ప్రభుత్వం అర్థం చేసుకోక పోవడంతో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే యాప్ రద్దు రైతులకు నేరుగా యూరియాను కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులకు అందించే యూరియా పై సీలింగ్ ఎత్తివేయాలని అన్నారు. రైతులకు ఎంత యూరియా అవసరమైతే అంత సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కామిని శ్రీనివాస్, అల్లిపూర్ సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాపయ్య, గంగాపూర్ సొసైటీ మాజీ చైర్మన్ కనకరాజు, మాజీ ఎంపీటీసీ దుర్గారెడ్డి, చంద్రమౌళి, బిఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, రాచకొండ లింగం, రాచకొండ బిక్షపతి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజనగరం నియోజకవర్గంలో వ్యవసాయాన్ని పండగ చేస్తాం

**ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ**
**పురుషోత్తపట్నం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటి విడుదల**



**రాజనగరం :** నియోజకవర్గంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని, అన్నదాతల ముఖాల్లో ఆనందం చూసే వరకు విశ్రమించనని రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్పష్టం చేశారు. గురువారం సీతానగరం మండలం, పురుషోత్త పట్నం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేసే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు రుడా ఛైర్మన్ శ్రీ బొడ్డు వెంకటరమణ చౌదరి, కాకినాడ జిల్లా టీడీపీ ఇంచార్జ్ శ్రీ జ్యోతుల నవీన్ గారు పాల్గొన్నారు.×ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులు, వాటి మరమ్మతులు, పెండింగ్ బిల్లులు మరియు నిధుల మంజూరుపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గారు ప్రత్యేక దృష్టి సారించారు. దీనిపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి , మంత్రి నారా లోకేష్ గారికి మరియు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారి దృష్టికి తీసుకువెళ్లారు. ఫలితం గా నియోజకవర్గంలో సాగునీటి వసతులు మెరుగుపడు తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గారు మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందుబాటులోకి వచ్చినందున, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా, సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ సహకారంతో ఇరిగేషన్ ప్రాజెక్టుల ఆధునీకరణ పనులు సరవేగంగా జరుగుతున్నాయని, రైతులకు సాగునీరు అందించడం తన రాజకీయ జీవితంలో మర్చిపోలేని సంఘటన అని పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మరియు ప్రభుత్వ సహకారంతో పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తున్నామని హామీ ఇచ్చారు.×ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి చెందిన నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ మైదానంలో నూతన ఐరన్ షెడ్డు ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**మహబూబ్నగర్ :** జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ మైదానంలో నూతనంగా నిర్మించిన ఐరన్ షెడ్డు జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ జానకి, సమక్షంలో ప్రారంభించారు. ఈ ఐరన్ షెడ్ నిర్మాణానికి గతంలో విధులు నిర్వహించిన జిల్లా కలెక్టర్ చొరవతో డీఎంఎఫ్టీ (ఆఓఈ) నిధుల నుండి మంజూరు చేయడం జరిగిందని, ఆ నిధులతో ఈ నిర్మాణం పూర్తయి నేడు ప్రజలకు, పోలీసు శాఖకు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధి మరియు సమర్థవంతమైన పరిపాలనలో అన్ని శాఖల అధికారులు పరస్పర సహకారంతో పనిచేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు. జిల్లా యంత్రాంగంలోని వివిధ శాఖల మధ్య సమన్వయం, సహకారం ఉండటం వల్ల పరిపాలన మరింత సమర్థవం తంగా సాగుతుందని పేర్కొన్నారు. పోలీసు శాఖ ప్రజా భద్రత కోసం నిరంతరం సేవలందిస్తోందని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీజానకి, మాట్లాడుతూ, పోలీసు శాఖ అవసరాలను గుర్తించి డీఎంఎఫ్టీ నిధుల ద్వారా మంజూరు చేసి ఐరన్ షెడ్ నిర్మాణానికి సహకరించిన జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు, యూనిట్ల నుండి సిబ్బంది తరచూ అధికారిక విధుల నిమిత్తం వస్తుంటారని, వారు వేచి ఉండే సమయంలో ఎండ, వర్షం వంటి ఇబ్బందులు లేకుండా ఈ ఐరన్ షెడ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే పోలీసు పరేడ్లు, సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఇతర అధికారిక కార్యక్రమాల నిర్వహణకు కూడా ఈ షెడ్ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్బీ డీఎస్పీ రమణారెడ్డి, వర్టికల్ డీఎస్పీ బాలాజీ, ఆర్ఐలు కృష్ణయ్య, నాగేష్, అశోక్ కుమార్ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తే దండనే

-మొదటిపేజీ తరువాయి

జరుగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆలోచనా విధానాన్ని, పరిపాలనా వ్యవస్థపై నమ్మకాన్ని ప్రభావితం చేసే స్థాయికి సోషల్ మీడియా దుర్వినియోగం చేరుకుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, రాజకీయ విమర్శలు విధానాలపై ఉండాలి గానీ వ్యక్తిగత దూషణలు, అసత్య ప్రచారాలు, వ్యక్తిత్వ హననంగా మారకూడదని మంత్రి స్పష్టం చేశారు. ఈ అంశంపై జరిగిన సమగ్ర సమీక్షా సమావేశంలో పోలీసు ఉన్నతాధికారులతో విస్తతంగా చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలు, బాలికలు, మైనర్లపై సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న అవమానకర ప్రచారం, అసభ్యకర పోస్టులు, వ్యక్తిత్వ హననంపై ప్రభుత్వం అత్యంత తీవ్రంగా స్పందిస్తోందని చెప్పారు. ప్రజాప్రతినిధులు, మంత్రులు, ప్రజా జీవితంలో ఉన్న ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న దుష్ప్రచారంపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ ఆధ్వర్యంలో జేఈఈ, నీట్ పరీక్షలకు విద్యార్థులకు ఇంటెన్సివ్ రెసిడెన్షియల్ కోచింగ్ అందించేందుకు విశాఖపట్నం జిల్లా మేగాద్రిగడ్డ, గుంటూరు జిల్లా తాడికొండ, నెల్లూరు జిల్లా కోటలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం పేరిట మూడుసెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అనకాపల్లి జిల్లా పర్వాడ ఇండస్ట్రియల్ పార్క్ లో రూ.1600 కోట్ల పెట్టుబడితో 3.5 ఎగి సోలార్ సెల్ తయారీ యూనిట్ను ఏర్పాటు చేసి, తద్వారా 750 మందికి ఉపాధి కల్పించే విధంగా అక్షత్ గ్రీన్టెక్ ప్రైవేట్ లిమిటెడ్కు ఎకరానికి రూ.65 లక్షల రాయితీ ధరతో 34.02 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఆమోదం. అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయ నిర్మాణం కోసం ఏపీ ఆయిల్ ఫెడ్కు 2 ఎకరాల భూమిని దీర్ఘకాలిక లీజు ప్రాతిపదికన కేటాయించే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అదేవిధంగా రాయదుర్గంలో 50 సెంట్ల భూమిని రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం తెలుగుదేశం పార్టీకి ఏడాదికి రూ.1,000/-- చొప్పున 66 ఏళ్ల లీజు ప్రాతిపదికన, 99 సంవత్సరాల వరకు పొడిగించే విధంగా దాఖలా పరిచే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

## ఆర్టీఐ నిబంధనల అమలులో నిర్లక్ష్యం సహించం



(అంకుశం, అమరావతి, జులై 10): సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) లోని సెక్షన్ 4 (1) (బి) నిబంధనలను ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో తప్పనిసరిగా అమలు చేయాలని, చట్టం అమలులో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ సహించబోమని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ సజ్జా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఆర్టీఐ చట్టం అమలుపై శుక్రవారం విజయవాడ రూరల్లోని గొల్లపూడిలో ఉన్న పలు ప్రభుత్వ కార్యాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం, గొల్లపూడి గ్రామ పంచాయతీ కార్యాలయంతోపాటు డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ కార్యాలయం, బందరు రోడ్డులోని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) కార్యాలయాలను సందర్శించి, ఆర్టీఐ చట్టం అమలు తీరును పరిశిలించి, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఆయా కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ఆర్టీఐ రిజిస్టర్లు, రికార్డులు, పౌరులకు అందిస్తున్న సమాచార వ్యవస్థను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన సమాచార కమిషనర్ మాట్లాడుతూ... ఆర్టీఐ చట్టం ప్రభుత్వ ఆఫీసుల్లో ఏవిధంగా అమలు అవుతుందో పరిశీలనలో భాగంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. గత కొంతకాలంగా రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్టీఐ నిబంధనలు సక్రమంగా అమలు కావడం లేదంటూ కమిషన్కు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు, మొదటి అప్పీలేట్ అథారిటీల వివరాలతో కూడిన నేమ్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, జాబ్ చార్టులు, సిటిజన్ చార్టర్లను ప్రదర్శించకపోవడం వంటి లోపాలను రాష్ట్రవ్యాప్తంగా గుర్తించినట్లు పేర్కొన్నారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ దేవాదాయ శాఖలో ఆర్టీఐ చట్టం అమలు తీరును రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ కు వివరించారు. అలాగే గొల్లపూడి గ్రామ పంచాయతీ, డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు అందించిన వివరాలు, రికార్డులను పరిశీలించిన ప్రధాన సమాచార కమిషనర్ సంతప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏపీపీఎస్సీ చైర్మన్ ప్రొఫెసర్ సి. శశిధర్, కార్యదర్శి పట్టంశెట్టి రవి సుభాష్, గొల్లపూడి పంచాయతీ కార్యదర్శి చింతలమ్మ, దేవాదాయ దర్మాదాయ శాఖ కార్యాలయంలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ వీవీఎస్కే ప్రసాద్, జాయింట్ కమిషనర్ రత్నరాజు, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## ఆర్టీసీలో 1500 కండక్టర్లు

**హైదరాబాద్ :** నిరుద్యోగ యువతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదిరిపోయే శుభవార్త చెప్పింది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఖాళీగా ఉన్న 1,500 కండక్టర్ పోస్టుల భర్తీకి సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నియామక ప్రక్రియను ఆర్టీసీ యాజమాన్యమే నేరుగా చేపట్టబోతుండగా... చాలా సంవత్సరాల తర్వాత తెలంగాణలో పర్మినెంట్ (శాశ్వత) ప్రాతిపదికన కండక్టర్ ఉద్యోగాలను భర్తీ చేస్తుండటం విశేషం.ఈ నోటిఫికేషన్లో అభ్యర్థులకు ఊరటనిచ్చే అత్యంత ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ ఉద్యోగాలకు ఎలాంటి రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించడం లేదు. కేవలం టెన్త్ క్లాస్ లో సాధించిన మార్కుల శాతాన్ని ప్రాతిపదికగా తీసుకుంటారు. ప్రభుత్వం నిర్దేశించిన రోస్టర్ విధానం, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం అభ్యర్థుల మెరిట్ లిస్టును సిద్ధం చేసి నేరుగా ఎంపిక ప్రక్రియ చేపడతారు. ఎలాంటి పోటీ పరీక్షలు లేకుండానే ప్రభుత్వ ఉద్యోగం సాధించే సువర్ణావకాశం కావడంతో నిరుద్యోగుల్లో హర్షం వ్యక్తమవుతోంది.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆర్టీసీలో పర్మినెంట్ బేసిస్పై కండక్టర్ పోస్టులను భర్తీ చేయడం ఇదే మొదటిసారి. గత కొన్నేళ్లుగా చాలా మంది ఉద్యోగులు రిటైర్ కావడంతో ఖాళీలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా హైదరాబాద్, సికింద్రాబాద్ లాంటి మహానగరాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఇప్పటివరకు తాత్కాలికంగా ఔట్సోర్సింగ్ సిబ్బందితోనే బస్సులను నడిపించారు. ఇప్పుడు నేరుగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి అనుమతి రావడంతో ఆర్టీసీ రూపురేఖలు మారనున్నాయి.అయితే, అఫీషియల్ నోటిఫికేషన్ విడుదలకు ముందు ఒక చిన్న సాంకేతిక సమస్య ఎదురైంది. గతంలో ఎస్ఎస్సీ బోర్డు మార్కుల విధానాన్ని అమలు చేయగా.. ఆ తర్వాత కొన్నేళ్ల పాటు జీపీఏ (ఉఖం) గ్రేడింగ్ విధానాన్ని తెచ్చింది. మళ్లీ ఇటీవల మార్కుల విధానాన్ని కొనసాగిస్తోంది. దీనివల్ల అప్లై చేసుకునే అభ్యర్థుల్లో కొందరికి మార్కులు, మరికొందరికి కేవలం గ్రేడింగ్ మాత్రమే సర్టిఫికేట్లలో ఉన్నాయి.దీంతో జీపీఏ గ్రేడింగ్ను మార్కుల శాతంలోకి ఎలా కన్వర్ట్ చేయాలి? ఇరు విధానాల అభ్యర్థులను సమానంగా ఎలా అంచనా వేయాలనే దానిపై స్పష్టత ఇవ్వాలని ఆర్టీసీ అధికారులు ఎస్ఎస్సీ బోర్డుకు లేఖ రాశారు. బోర్డు నుంచి ఈ మార్గదర్శకాలు అందిన వెంటనే కండక్టర్ ఉద్యోగాల అధికారిక నోటిఫికేషన్ విడుదల కానుంది.

## ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాను కోర్టుకు హాజరు కావలసిందిగా ఆదేశాలు

**సికింద్రాబాద్ :** కంటోన్మెంట్ బోర్డు కు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన టిపిటి బకాయిల విషయంపై హైకోర్టు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాను కోర్టుకు హాజరు కావలసిందిగా ఆదేశాలు జారీ అయినట్లు మాజీ కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ బోర్డుకు గత

# విపత్తుల సమయంలో ఎస్డీఆర్ఎఫ్ కీలకం

**ఎప్పుడైనా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ లోని 17 వ బెటాలియన్ లో ఎస్డీఆర్ఎఫ్ యంత్రాలు, పరికరాల ప్రదర్శన**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**



**రాజన్న సిరిసిల్ల :** విపత్తుల సమయంలో స్టేట్ డిసాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్ డీ ఆర్ ఎఫ్) అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్ లోని 17 వ బెటాలియన్ లో స్టేట్ డిసాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్ డీ ఆర్ ఎఫ్) ఆద్వర్యంలో విపత్తులు, వరదలు వచ్చే సమయంలో ఉపయోగించే యంత్రాలు, పరికరాల ప్రదర్శన గురువారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాధితులను గుర్తించే కెమెరా, రిమోట్ కంట్రోల్ లైఫ్ బోయ్ (ప్రాణరక్షక తేలియాడే పరికరం), తనిఖీ రంధ్రం చేసే పరికరం, ఎత్తైన వెలుతురు స్తంభం (లైట్ మాస్ట్), రక్షణ కార్యక్రమాల కోసం ఉపయోగించే రోటరీ కట్టింగ్ యంత్రం,గాలి ద్వారా బరువులను ఎత్తే లిఫ్టింగ్ బ్యాగ్, పీవీసీ రక్షణ దుస్తులు, హైడ్రాలిక్ స్ప్రెడర్ కట్టర్ (లోహాన్ని విప్పే, కత్తిరించే పరికరం) ప్రదర్శన లో పెట్టగా, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులతో కలిసి పరిశీలించారు.ఒక్క యంత్రం పనితీరు, వాటిని ఉపయోగించే విధానాన్ని వివరించారు.గత ఏడాది వరదలు వచ్చినప్పుడు కామారెడ్డి, వరంగల్ ఇతర ప్రాంతాల్లో ఎస్ డీ ఆర్ ఎఫ్ టీమ్ అందించిన సేవల వీడియోలను ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. జిల్లాలో నాలుగు రిజర్వాయర్లు ఎగువ మానేరు, మధ్య మానేరు, అన్నపూర్ణ, మల్కపేట ఉన్నాయని తెలిపారు. వర్షాకాలంతో పాటు సెప్టెంబర్, అక్టోబర్ నెలలో భారీ వరదలు వచ్చే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. ఎస్ డీ ఆర్ ఎఫ్ బృందం శిక్షణ లో నేర్చుకున్న అంశాలు విపత్తులు సంభవించినప్పుడు తక్షణమే వినియోగించాల్సి వస్తుందని తెలిపారు.అప్పుడు ప్రతి నిమిషం విలువైందని స్పష్టం చేశారు. రెవెన్యూ, పోలీస్, ఫైర్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులు ఒక టీమ్ గా సమాచారం చేరవేస్తూ.. వరదలు వచ్చినప్పుడు సమన్వయంతో సేవలు అందించాలని ఆదేశించారు. గత ఏడాది వరదలు వచ్చినప్పుడు వివిధ జిల్లాల్లో ఉత్తమ సేవలు అందించిన ఎస్డీఆర్ఎఫ్ బృందం, ఇతర అధికారులను అభినందించారు. ఎప్పుడైనా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు.ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడు తూ.. వర్షాలు వస్తే సేవలు అందించేందుకు ఎప్పుడైనా సిద్ధంగా ఉండాలని సూచించారు. గత ఏడాది వరదలు సంభవించి ఇబ్బంది పడిన చోట్ల అధికారులు పరిశీలించి.. ఇంకా కావలసిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. విపత్తులు సంభవించినప్పుడు వాడే పరికరాలు, యంత్రాలతో మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశించారు. ఇంకా ఏమైనా యంత్రాలు, పరికరాలు కావాల్సి ఉంటే ముందస్తుగా తెప్పించాలని సూచించారు. ఉత్తమ సేవలు అందిస్తున్న అధికారులు, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కమాండెంట్ పీ జె.పి.సి. ఛటర్జీ, అడిషనల్ కమాండెంట్ ఎంఐ సురేష్,అసిస్టెంట్ కమాండెంట్ సురేష్, ఎస్డీఆర్ఎఫ్ ఆర్ఐ బండి శ్రీనివాస్, తహసీల్దార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీ అకౌంట్లలో 1400 కోట్లపై నిగ్గు తేల్చాలి



**హైదరాబాద్ :** సింగరేణిలో పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై మీడియాతో మాట్లాడిన టీఆర్ఎస్ చీఫ్ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ఖాతాలో రూ.1,400 కోట్ల అవినీతి సొమ్ము ఉందని అన్నారు. దీన్ని వెంటనే అమరవీరుల కుటుంబాలకు పంచాలని డిమాండ్ చేశారు. తన కంఠంలో ప్రాణం ఉండగా మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లేది లేదన్నారు. తాను మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్తానంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సింగరేణి కార్మికులకు కోసం 20వ తేదీ నుంచి నిరవధిక దీక్ష చేస్తున్నట్టు ప్రకటించారు. టీఆర్ఎస్ అనే పేరు తనకు రాకుండా ఉండాలనే కుట్రతో ఈసీకి వెయ్యికి పైగా కంప్లైంట్స్ బీఆర్ఎస్ ఇచ్చిందని చెప్పారు. భయం లేదంటూనే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. నా ప్రజా పోరాటాలను ప్రజల్లోకి వెళ్లకుండా కాంగ్రెస్, బీజేపీతో చేతులు కలుపుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఒక నీతి, నియమం అంటూ ఏమీ లేవా అని ప్రశ్నించారు. తల్లి, చెల్లె అనే సభ్యత మరిచి బీఆర్ఎస్ సోషల్ మీడియాలో ఇష్టానుసారం కామెంట్లు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. సభ్యత మరిచి తిడితే ఊరుకునేందుకు ఇది ఆంధ్రా కాదు, కాళ్లు విరగొట్టి చేతుల్లో పెడతాం బిడ్డా అని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. కేటీఆర్ తన మిత్రుడు ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు క్విడ్‌ప్రో కో ద్వారా అక్రమ పర్మిషన్లు ఇచ్చారని అన్నారు. “కాళేశ్వరం అవినీతిలో అనకొండ అయిన హరీశ్‌రావు నే బీఆర్ఎస్ ఇంకా ముందు పెడుతోంది. ఇక ఆ పార్టీ జీవితంలో బాగుపడదని స్పష్టమైంది. చేసిన అవినీతి, పెద్ద ఆయనకు అంటించిన అవినీతి మరకలు చాలవన్నట్లుగా మూడు నెలలు మంత్రి పదవి కావాలంట?. బీఆర్ఎస్ మీద కోపంతో కాళేశ్వరం నీళ్లను ముఖ్యమంత్రి ఎత్తిపోయటం లేదు. అర కిలోమీటర్ రాళ్ల కట్ట కడితే మొత్తం నీళ్లు ఎత్తిపోసుకోవచ్చు.” అని అన్నారు. పార్టీ పెట్టుకొని తన పని తాను చేసుకుంటూ పోతున్నానని, ఇప్పటి వరకు కూడా బీఆర్ఎస్ విషయంలో ఎక్కడ పర్సనల్ విషయాలు చెప్పలేదని కవిత అన్నారు. “పార్టీ పెట్టిన ఆరు నెలల వరకు అన్ని పార్టీల గురించి మాట్లాడి ఆ తర్వాత ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని నిర్ణయించుకున్నాను. కానీ నా పార్టీతో భయం లేదంటూనే బీఆర్ఎస్ వాళ్లు వెయ్యి కి పైగా ఈసీకి కంప్లైంట్స్ ఇచ్చారు. మా పార్టీకి సంబంధించిన వార్తలు రాసే వారికి గుంటనక్క ఫోన్లు చేస్తూ రాయవద్దని చెబుతోంది. అదే విధంగా 188 కోట్లు పెట్టి కేటీఆర్ ఇటీవలే పయోనీర్ అనే ఇంగ్లీష్ పేపర్ కొనుగోలు చేశాడు. క్విడ్ ప్రొకోలో భాగంగా తన మిత్రుడు ప్రదీప్ కన్ స్ట్రక్షన్‌కు అక్రమంగా పర్మిషన్లు ఇచ్చి పెద్ద భవనాలు కట్టుకునే అవకాశం ఇచ్చాడు. డబ్బు ఉంటే సోషల్ మీడియా, మీడియాను కొనుగోలు చేసి మా వార్తలు రాకుండా చేయాలని చూస్తున్నారా?. పార్టీని జోడెద్దుల మాదిరిగా నడపాల్సిన వాళ్లే అంబోతుల్లాగా సిగ్గు లేని వ్యవహారాలు చేస్తున్నారు. అసలు బీఆర్ఎస్ పార్టీకి నీతి, నియమం, ఒక విధానం అంటూ లేకుండా చేస్తున్నారు. ఒక పార్టీ తన విధానాలు చెప్పుకుంటూ ప్రజా పోరాటాలు చేసుకునే హక్కు లేదా? మేము ఉద్యమకారుల గురించి పోరాటం చేస్తే ఆ వార్తలు రాకుండా ఫోన్లు చేసి అడ్డుకున్నారు. అంటే మీరు ఉద్యమకారులకు అన్యాయం చేస్తే...మేము పోరాటం చేయటం మీకు సమస్యగా మారిందా?”“అసలు బీఆర్ఎస్ పార్టీ అకౌంట్‌లో ఉన్న 14 వందల కోట్ల రూపాయలు క్విడ్ ప్రొ కో ద్వారా వచ్చినవి కావా? మీ పార్టీలో అకౌంట్‌లో ఉన్న డబ్బును అమరవీరుల కుటుంబాలకు కోటి చొప్పున పంచాలని డిమాండ్ చేస్తున్నా. ఒక ఆడబిడ్డ ఒంటరిగా ధైర్యంగా పోరాటం చేస్తే ఇన్ని కుట్రలు చేస్తారా? ప్రజల కోసం పోరాటం చేయాలంటే ప్రజాబలం, గుండె బలం ఉండాలి. దమ్ముంటే నాతో పాటు ప్రజా సమస్యల పోరాటం విషయంలో పోటీ పడండి. నేను మళ్లీ బీఆర్ఎస్ లోకి వెళ్తానంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు మళ్లీ బీఆర్ఎస్ లో చేరేదే లేదు. ఫినిక్స్ సంస్థకు 80 వేల కోట్ల విలువైన భూములు కట్టబెట్టారు. వాడు ఆంధ్రావాడా? తెలంగాణ వాడా? ఆ సంస్థ వాడు 33 లక్షల టన్నుల కలప కొట్టేస్తున్నాడు. ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ పెట్టిన కేసులను కూడా మళ్లీ పట్టించుకోవటం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన భూమికి ఇంకా ఎక్కువగా ఈ ప్రభుత్వం కూడా భూమి ఇస్తోంది. అవినీతి విషయంలో బీఆర్ఎస్ కిటికీలు తెరిస్తే కాంగ్రెస్ తలుపులు తెరిచింది.” కచ్చితంగా తాము అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వం అప్పన్నంగా అప్పగించిన భూములు అన్నింటిపైన రివ్యూ చేస్తామన్నారు. మొత్తం అవినీతిని కక్కిస్తామన్నారు. ఎవరినీ కూడా వదలిపెట్టబోమని చెప్పారు. ఈ రెండు పార్టీలకు అసలు ప్రజా అజెండా అనేదే లేదని మండిపడ్డారు. కేవలం దోచుకోవటం మీద దృష్టి ఉందని ఫైర్ అయ్యారు. “తెలంగాణ ఉద్యమం సమయంలో చిన్న కాంట్రాక్టర్లు, స్కూల్ యాజమాన్యాలు ఎంత ఖర్చు చేశారు. తెలంగాణ సాధించిన తర్వాత వారికి న్యాయం జరగాలని నేను బీఆర్ఎస్ లో ఉండి కొట్లాడాను. అప్పుడు కూడా ఉద్యమకారులు, కార్మికుల కోసం నేను ఫైట్ చేశాను. కార్మికులతో ఎవరున్నారో, కాంట్రాక్టర్లతో ఎవరున్నారో ప్రజలందరికీ తెలుసు. బీఆర్ఎస్‌లో ఉండి కూడా ఉద్యమకారుల కోసం వారి పక్షాన నిలబడ్డాను. కానీ వారికి అన్యాయం జరిగింది. అందుకే చాలా ఆవేదనతో చెబుతున్నా: బీఆర్ఎస్ పార్టీ అకౌంట్ లో ఉన్న డబ్బును అమరవీరుల కుటుంబాలకు పంచాలి.

# బండి భగీరథ్‌కు బెయిల్



**హైదరాబాద్ :** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు హైకోర్టులో ఊరట లభించింది. పోక్సో కేసులో అరెస్టు అయ్యి జైల్లో ఉన్న ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు అయ్యింది. ఇరు పక్షాల వాదన విన్న హైకోర్టు భగీరథ్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు పలు షరతులు విధించింది. దర్యాప్తునకు సహకరించాలని ఆదేశించింది. సాక్షులను ప్రభావితం చేసే చర్యలు చేపట్టవద్దని స్పష్టం చేసింది. లక్ష పూచికత్తు సమర్పించాలని పేర్కొంది.బండి భగీరథ్ తనపై అత్యాచారం చేశాడని 16ఏళ్ల బాలిక హైదరాబాద్‌లోని పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తనకు మాయమాటలు చెప్పి తన పలు మార్లు అఘాయిత్యానికి పాల్పడినట్టు తల్లితో కలిసి ఆమె ఫిర్యాదు చేయడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. వెంటనే కేసు నమోదు చేసిన పోలీసులు ఆమె వయసు నిర్ధారించుకున్న తర్వాత పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశారు. ఇంతలో బండి భగీరథ్ కనిపించకుండా పోయారు. నాలుగు రోజుల హైడ్రామా తర్వాత పోలీసులు ఆయన్ని కూడా అరెస్టు చేశారు. వెంటనే కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. అప్పటి నుంచి 45రోజుల పాటు రిమాండ్ ఖైదీగా భగీరథ్ ఉన్నారు. ఈ మధ్య పరీక్షలు ఉన్నాయని చెప్పి మధ్యంతర బెయిల్ తీసుకున్నారు. వారం రోజుల పాటు ఇంట్లో ఉండి పరీక్షలు రాసిన తర్వాత కోర్టులో లొంగిపోయారు. ఈ కేసులో తనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టులో పిటిషన్ వేసుకున్నారు. దీనిపై నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. భగీరథ్ విద్యార్థి అని జైల్లో ఉండటం వల్ల చాలా ఆయన కెరీర్‌పై ఎఫెక్ట్ పడుతుందని వాదించారు. పరస్పర అంగీకారంతో జరిగిన విషయాలను కక్షపూరితంగా బహిర్గతం చేసి కేసులు పెట్టారని అన్నారు.దీనిపై పీపీ లాయర్లు తప్పుపట్టారు. ఆయనకు బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని, ఆయన ఫ్యామిలీకి ఉన్న పలుకుబడిన ఉపయోగించి కేసును తప్పుదారి పట్టిస్తారని అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసు విచారణ కీలక దశకు చేరుకుందని అభియోగపత్రాలు దాఖలు చేస్తామని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో బెయిల్ మంజూరు చేస్తే కచ్చితంగా దర్యాప్తుపై ప్రభావం చూపుతుందన్నారు. అన్ని వర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ కె. సుజన తీర్పును రిజ్వర్ చేశారు. ఈ మధ్యాహ్నం తీర్పు వెల్లడించారు. బండి భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీని కోసం షరతులు విధించారు.

## త్రి లింగేశ్వర ఆలయానికి 50వేల రూపాయలు విరాళం.



**,అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 10** పట్టణంలోని పేట బసవన్న కట్ట వీధిలో గల శ్రీ త్రిలింగేశ్వర ఆలయమునకు విరాళాధాత జి రామసుబ్బయ్య అండ్ సన్స్, జి సావిత్రమ్మ, జి. రామసుబ్బయ్య కుటుంబ సభ్యులు తమ వంతుగా భక్తిగా ఆలయ అభివృద్ధి పనులకు గాను 50 వేల రూపాయలను కమిటీ కు అందజేశారు. అనంతరం కమిటీ సభ్యులు దాత కుటుంబ సభ్యుల పేరిటన ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించి ఘనంగా సత్కరించారు.

## మార్కెట్ అగ్ని ప్రమాద బాధితులకు రామచంద్రపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ చేయూత

క్షల మానవతా విరాళం అందజేత



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 10:** ద్రాక్షారామం మార్కెట్‌లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వ్యాపారులను ఆదుకునేందుకు ది.రామచంద్రపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో రూ.1.72 లక్షలు (1,72,316) ఆర్థిక సహాయాన్ని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంకు అందజేశారు. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన మొత్తం 48 మంది బాధిత వ్యాపారులకు ఈ సహాయాన్ని అందించేందుకు ది. ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు ముందుకు వచ్చారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపుమేరకు వ్యాపారులను ఆదుకోవడం సామాజిక బాధ్యతగా భావించి ఈ సహాయ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన ది ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. బాధితులకు అందిన ప్రతి రూపాయి వారి పునరావాసానికి ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొవ్వూరి తాతారెడ్డి, సెక్రటరీ పసుపులేటి వీర వెంకట సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యక్షులు కంచుమర్తి బాబురావు, ది. రామచంద్రపురం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి.!

**ధర్మవరం నియోజకవర్గ టీడీపి అబ్జర్వర్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు.**



**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 10** ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కూడా చైర్మన్, ధర్మవరం నియోజకవర్గ పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం టీడీపీ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రోగ్రెస్ ను పరిశీలించారు.పట్టణంలోని గాంధీనగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ---స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంపై కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం నియోజకవర్గంలో జరుగుతున్న ఓటర్ వెరిఫికేషన్ ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను సోమిశెట్టి వెంకటేశ్వర్లు నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ అత్యంత కీలకమైనదని, క్షేత్రస్థాయిలో ఓటర్ వెరిఫికేషన్‌ను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లాలని నాయకులకు, కార్యకర్తలకు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నియోజకవర్గంలోని పలు రకాల సమస్యలను సోమిశెట్టి దృష్టికి తీసుకురాగా, వాటిపై కూలంకషంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి రాష్ట్ర ఆగ్రో సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య టీడీపి పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర్,ఎన్. ఫణి కుమార్ శ్రీ శైలం పురుషోత్తం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మతం మారడంఇష్టం లేక ఆత్మహత్య

**హైదరాబాద్ :** ఆర్థిక వివాదాలు, మతం మారాలంటూ పొరుగువారి నుంచి ఎదురైన తీవ్ర ఒత్తిడి కారణంగా ఓ దంపతులు ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన హైదరాబాద్‌లో చోటుచేసుకుంది. వరంగల్ జిల్లాకు చెందిన ఈ జంట, తమ ఇద్దరు చిన్నారులను అనాథలను చేస్తూ జూలై 2న ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ప్రాణాలు వదిలారు. క్రైస్తవ మతంలోకి మారాలని పొరుగువారు తమ తల్లిదండ్రులను బలవంతం చేశారని, ఆ వేధింపులే వారి ఆత్మహత్యకు దారితీశాయని వారి 14 ఏళ్ల కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేయడం సంచలనం సృష్టిస్తోంది.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేటకు చెందిన రవికుమార్, శిరీష దంపతులు జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వలసు వచ్చి, హయత్‌నగర్ పరిధిలోని కుంట్లూరులో

# రాష్ట్ర సమాచార కమిషనర్ సుడిగాలి పర్యటన





**సమాచార హక్కు చట్టం అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.**

**రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ జి. ఆదెన్న**

**అంకుశం న్యూస్అనంతపురం, జూలై 10:** అనంతపురం జిల్లాలోఆంధ్రప్రదేశ్ సమాచార కమిషనర్ జి . ఆదెన్న క్షేత్రస్థాయిలో శుక్రవారం విస్తృతంగా పలు ప్రాంతాలలో ఆకస్మికంగా సుడిగాలి పర్యటన చేశారు. తొలుత అనంతపురం నగరంలోని జీసస్ నగర్ సచివాలయం, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా కోర్టు, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్, కోర్ట్ రోడ్ లోని ప్రభుత్వ పాఠశాల , బుక్కరాయసముద్రం, నార్పల, కళ్యాణదుర్గం తదితర ప్రాంతాలలో ఆకస్మికంగా సందర్శించి ఆర్టీ దరఖాస్తుల స్వీకరణ మరియు వాటి సకాలంలో పరిష్కారం పెండింగ్ వివరాలను సంబంధిత అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలు తీరును క్షేత్రస్థాయిలోపర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ప్రజలకు సమాచారాన్ని పారదర్శకంగా జవాబుదారీతనంతో అందించడం ప్రతి ప్రభుత్వ అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. ఆర్టిఏ చట్టం ప్రజాస్వామ్యంలో పారదర్శకత జవాబుదారితనాన్ని పెంపొందించే కీలక సాధనమని తెలిపారు. రాష్ట్ర సమాచార కమిషనర్ . ముఖ్యంగా సమాచార హక్కు చట్టం- 2005 లోని సెక్షన్ 4 (1(ఎ)మరియు ఇతర శాసనబద్ధమైనబాధ్యతలనుపాటించడంలో ప్రాథమికంగా వైఫల్యం చెందిన పలువురు పి ఐ ఓ లకు తనిఖీల భాగంగా షోకాజ్ నోటీసులను జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషనర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్లు 18(3) 18 (4 )మరియు 19 (8) (ఏ) కింద తనిఖీ చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం నిర్వహించిన తనిఖీలలో పలు లోపాలను గుర్తించడం జరిగిందని అదేవిధంగా నిబంధనలో ఉల్లంఘనలు జరిగాయని పేర్కొన్నారు. ముఖ్యంగా సిటిజన్ చార్టర్ ప్రదర్శించ బడలేదని మరియు సదరు ఆయా పిఐఓలు ఆర్టిఐ చట్టం పట్ల అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మరికొన్నిచోట్ల ప్రజా సమాచార అధికారి మరియు మొదటి అప్పిలేట్ అధికారి పేర్లు మరియు సంప్రదింపు వివరాలు చూపే డిస్ప్లే బోర్డులు కార్యాలయంలో లేనందున వాటిని సక్రమంగా ప్రదర్శించాలని సూచించారు. తన పర్యటనలో ప్రాథమిక పరిశీలనలో బాధ్యతలను పాటించడంలో ప్రాథమికంగా విఫలమైన వారికి సమాచార హక్కు చట్టం 2005లోని సెక్షన్ 19 (8)(ఎ) కింద షోకాస్ నోటీసులను జారీ చేయడం జరిగిందని ఈ నోటీసులు అందిన15 రోజులలోపు వివరణ ఇవ్వవలసిందిగా ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, రెండవ పట్టణ సిఐ పుల్లయ్య, ఎస్సై రామకృష్ణ వివిధ శాఖలకు చెందిన పలువురు అధికారులు , సచివాలయ ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి






**ధర్మవరంలో మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, రాజశేఖర్,ఎస్పీ సతీష్ కుమార్**

**జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పిలుపు**

**డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి**

**జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**

**అంకుశం ప్రతినిధిధర్మవరం,జూలై,10:** యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం ధర్మవరం లోనీ కళాశాల మైదానం నందు నిర్వహించిన మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ కలిసి జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ ఎప్పుడూ సాధారణ ప్రజలతో మాట్లాడే తమకు, ఈరోజు ఉత్సాహవంతులైన యువతను, దేశానికి ఎంతో కీలకమైన విద్యార్థులను కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు.గంట సేపటి నుండి ఎంతో క్రమశిక్షణతో ఎదురుచూస్తున్న విద్యార్థుల తీరును ఆయన అభినందించారు. తాము చదువుకునే రోజుల్లో డ్రగ్స్ వంటి వాటి గురించి వినేవాళ్లం కాదని, కనీసం టీవీలు కూడా ఉండేవి కావని గుర్తుచేశారు.కానీ నేటి యువతను పక్కదారి పట్టించడానికి చుట్టూ ఎన్నో రకాల ఆకర్షణలు (ఇంట్లో టీవీ, చేతిలో మొబైల్, బయట బైక్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా వంటివి) ఉన్నాయని పేర్కొన్నారు.ఇన్ని ఆకర్షణలు ఉన్నప్పటికీ, వాటిని ఎదిరించి విద్యార్థులు తమ కెరీర్‌ను మౌల్డ్ చేసుకుంటున్నారంటే.. నాటి తరం కంటే నేటి తరం ఎంతో గొప్పదని కలెక్టర్ కొనియాడారు.స్నేహితుల ఒత్తిడి వల్ల అలవాటయ్యే సిగరెట్లు, డ్రగ్స్ వంటి వ్యసనాలు మొదట నెమ్మదిగా ప్రారంభమై, ఆ తర్వాత వాటి నుండి బయటపడటం చాలా కష్టంగా మారుతుందని హెచ్చరించారు.కేవలం పక్కన వారిని చూసి హీరోలా కనిపించాలనో, స్టార్లు లాగా హెయిర్ స్టైల్, డ్రెస్సింగ్ చేయాలనో అనుకోవడం సరికాదన్నారు.బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ లేకపోవడం వల్ల దేశంలో ఎంతో మంది యువత ప్రాణాలు కోల్పోతున్నరు.ఒక రాయిని పైనుంచి వదిలేస్తే అది సులభంగా కింద పడిపోతుంది, కానీ అదే రాయిని పైకి తీసుకురావాలంటే బలాన్ని ఉపయోగించాలి.చెడు అలవాట్లు కూడా రాయి కింద పడినంత సులభంగా వచ్చేస్తాయి, కానీ ఉదయాన్నే లేవడం, యోగా/వ్యాయామం చేయడం, ఉపాధ్యాయులను గౌరవించడం వంటి మంచి అలవాట్లను అలవర్చుకోవడానికి మనస్సును అదుపులో ఉంచుకుని ప్రత్యేకంగా శ్రమించాల్సి ఉంటుందని ఉదాహరించారు. యువతకు 'నిషా' (వ్యసనం) వద్దు.. 'ఇషా' (Enlightenmen/జ్ఞానోదయం) కావాలి అని స్పష్టం చేశారు.సరిహద్దుల్లో సైనికులు దేశం కోసం ఎలా పోరాడుతున్నారో, విద్యార్థులంతా దేశం లోపల ఉన్న డ్రగ్స్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వంటి సామాజిక రుగ్మతలపై పోరాడే సామాజిక యోధులుగా మారాలని పిలుపునిచ్చారు.విద్యార్థులంతా తమ కెరీర్‌లో ఉన్నతంగా ఎదుగుతూనే, సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని ఆకాంక్షించారు.

జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ

యువత మాదకద్రవ్యాలకు (డ్రగ్స్) దూరంగా ఉండి, దేశ ప్రగతికి భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'నశా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా జిల్లాలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కేవలం 23 ఏళ్ల వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ (మార్చి 23 – అమరవీరుల దినోత్సవం) స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. చిన్న వయసులోనే దేశం కోసం పోరాడిన భగత్ సింగ్ లాంటి వారిని తలుచుకుంటూ, యువత డ్రగ్స్ వంటి అలవాట్లకు బానిసలై తమ జీవితాలను పాడుచేసుకోవద్దని హితవు పలికారు.జిల్లాలో ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నట్లు లేదా విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు. దీని కొరకు 1972 లేదా 112 టోల్ ఫ్రీ నెంబర్లకు సంప్రదించవచ్చని ఎస్పీ వెల్లడించారు.

ఈ కార్యక్రమం లో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ జి. అర్చన,ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య,ధర్మవరం తహసీల్దార్,హరీష్ బాబు – బీజేపీ ఇంచార్జి,డాక్టర్ శ్రీనివాస రెడ్డి, రాఘవ, టీడీపీ ఇంచార్జి,శ్రీహరి, ాx, ఈగల్ విభాగం,డాక్టర్ జెథెస్వాని, వీణ, సైకాలజిస్ట్,విద్యార్థులు,ఆశా వర్కర్స్, తధితరులు పాల్గొన్నారు.

# చేయూత సంస్థ సేవలు అభినందనీయం-ఎంపీ ఉదయ్





**వృద్ధ దంపతులుకు ఇల్లు నిర్మించి ఇచ్చిన చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ**


**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 10:** సమాజ శ్రేయస్సు కోసం చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన సోమరౌతు తాతయ్య చక్రమ్మ వృద్ధ దంపతులు నిలువనీడ లేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న చేయూత సంస్థ స్పందించి వారికి నూతన గృహాన్ని నిర్మించింది. ఆ గృహాన్ని ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రారంభించి, వృద్ధ దంపతులతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..ప్రభుత్వ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో తోటి ఉద్యోగులతో కలిసి చేయూత స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి పలుసేవా కార్యక్రమాలు చేపడుతున్న సంస్థ వ్యవస్థాపకులు ఎం. రవికుమార్ ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. చేయూత సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని, సంస్థకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

## సర్ ప్రక్రియపై నిర్లక్ష్యం వీడాలి..

## జూలై 14 తుది గడువు.

**సర్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్.**





**అంకుశం న్యూస్అనంతపురం, జులై 10:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలోక్షేత్రస్థాయిలో " సర్" ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ -2026 ప్రక్రియను శుక్రవారం జిల్లాకేంద్రంలోనిపలుప్రాంతాలలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయాసచివాయ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వార్డులలో విధులునిర్వర్తిస్తున్న బిఎల్ ఓ లపనితీరునుపరిశీలించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని బిఎల్ఓలు బిఎల్ఎలతో మాట్లాడుతూ ఈనెల 14 సర్ ప్రక్రియ తుది గడువు ముగుస్తుందని అందువల్ల ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా సమన్వయంతో ఈ ప్రక్రియను వేగవంతంగా గడువులోగా పూర్తిచేయాలనిసూచించారు. ముఖ్యంగా ప్రస్తుతం తమ సొంత ఊరిలోఅందుబాటులో లేని వారు ఇటీవల ఇల్లు మారిన కుటుంబాలు లేదా ఓటర్ లిస్ట్ లో పేరు లేదని ఆందోళన చెందుతున్న అర్హులైన ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియంచేసుకునేవిధంగాఅవసరమైన మేరకు చర్యలు తీసుకొని తగిన సమాచారాన్నిఅందించి అలాంటి వారిని గుర్తించి పూర్తి వివరాలతో ఆన్లైన్ లో ఎన్యుమరేషన్ చేయాలని తెలిపారు. సర్ ప్రక్రియపై ప్రజలు నిర్లక్ష్యం వీడాలనిఅర్హులుఎట్టిపరిస్థితుల్లోనూ ఓటు కోల్పోద్దని ఈ ప్రక్రియపై అవగాహన కలిగి తమఓటునుకాపాడుకోవాలని వెంటనే ఆన్ లైన్ ఎన్యుమరేషన్ లో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతపురం నగరంలోని 45 వార్డ్ పరిధిలో ఉన్న 168 ,169, 170 , 171 పోలింగ్ కేంద్రాల ఓటర్లను కలిసి సర్వివరాలనుఅడిగితెలుసుకున్నారు. అలాగేఆయాసచివాలయాన్ని సందర్శించి ప్రత్యేక సమగ్ర సవరణప్రక్రియసమర్థవంతంగా వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు నమోదవుతున్న వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బిఎల్ఎ లతో పాటు ఇతర ఉద్యోగ సిబ్బందిని మరింతగా ఏర్పాటుచేసిప్రత్యేకసమావేశం నిర్వహించి రెండు రోజుల్లోగా పూర్తిస్థాయిలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా గడువులోగా బిఎల్ఓ లతో ఆన్లైన్ నమోదు, మరణించిన వారు లేక శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారు, ద్వంద నమోదు లు ఇతరులుగా గుర్తించిన వివరాలు లాంటి అంశాలలో సహకరించి పారదర్శకంగా సవరణల ప్రక్రియను జిల్లా ప్రజలు, డివిజన్ స్థాయి అధికారులు ఉద్యోగసిబ్బందిసమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్ ఓ లు జోష్న, కృష్ణవేణి ,శ్రావణి, బి ఎల్ ఏ నాగభూషణం వివిధ పార్టీలకు చెందిన నాయకులు బుగ్గయ్య చౌదరి, మునవ్వర్,నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మన ప్రభుత్వ ధ్యేయం



**కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్** అంకుశం న్యూస్,కదిరి,జూలై :10: శుక్రవారం కదిరి పట్టణంలోని మున్సిపల్ 33వ వార్డు, మూర్తిపల్లి ప్రాంతంలో నిర్వహించిన ప్రజా దర్బార్' కార్యక్రమంలో ప్రజలను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలు, కష్టసుఖాలను అడిగి తెలుసుకున్న కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్.ఈ సందర్భంగా హౌసింగ్, పెన్షన్లు,విద్యుత్ శాఖకు సంబంధించిన అంశాలతో పాటు తక్కువ వోల్టేజ్ సమస్యపై అనేక వినతులు ప్రజల నుంచి ఎమ్మెల్యేకు అందాయి.ప్రజలు సమర్పించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి మెజారిటీ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించిన ఎమ్మెల్యే.మిగిలిన దీర్ఘకాలిక సమస్యలను ప్రత్యేకంగా గుర్తించి, వాటిని అత్యంత ప్రాధాన్యతతో త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ప్రజల చెంతకే పాలనను తీసుకెళ్లడం,ప్రతి కుటుంబ సమస్యకు పరిష్కారం చూపడం, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్య మనీ ప్రజల సేవలో నిరంతరం అందుబాటులో ఉంటూ,ప్రతి సమస్య పరిష్కారమయ్యే వరకు నా కృషి కొనసాగుతుంధని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు

## ప్రజాసమస్యల పరిష్కారంలో అధికారులు జవాబుదారీతనంగా ఉండాలి-ఎమ్మెల్యే బండారు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 10:** ప్రజా దర్బార్ లో ప్రజలు సమర్పించే వినతుల పట్ల అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించకుండా, ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేలా జవాబుదారీతనంతో వ్యవహరించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రజా దర్బార్ నిర్వహించారు. గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలు, రెవెన్యూ సమస్యలు తదితర అంశాలకు సంబంధించిన వినతులను ప్రజల నుంచి స్వీకరించారు. మొత్తం ప్రజల నుంచి 16 వినతులు స్వీకరించారు. పలు సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. మిగిలిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.